




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం,
అక్టోబరు 7, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-




## రెండు దశల్లో బిహార్ ఎన్నికలు

### అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

**నవంబర్ 6న మొదటి దశ, 11న రెండో దశ పోలింగ్**

**నవంబర్ 14వ తేదీన ఓట్ల లెక్కింపు.. ఎస్ఐఆర్‌తో ఓటర్ల జాబితా శుద్ధీకరణ**

**69 లక్షల పేర్లు తొలగించాం .. అన్ని ఎన్నికలకు తల్లిలాంటివి బిహార్ ఎన్నికలు**

**ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్**

## సీజేఐపై దాడికి లాయర్ యత్నం

**కోర్టు గదిలో కేసులపై విచారణ జరుగుతుండగా ఘటన**

**అప్రమత్తమై మధ్యలోనే అడ్డుకున్న భద్రతా సిబ్బంది**

**దాడులు తనపై ఎలాంటి ప్రభావం చూపబోవన్న జస్టిస్ గవాయ్**

న్యూఢిల్లీ: దేశ అత్యున్నత న్యాయస్థానంలో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. సుప్రీంకోర్టులో సోమవారం ఉదయం 11.35 గంటలకు ఓ కేసుపై విచారణ జరుగుతుండగానే ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్‌పై ఓ న్యాయవాది బూటు విసిరేందుకు ప్రయత్నించడం తీవ్ర కలకలం సృష్టించింది. కోర్టుగదిలో విధుల్లో ఉన్న భద్రతా సిబ్బంది వెంటనే అప్రమత్తమై అడ్డుకోవడంతో ఆ బూటు జస్టిస్ గవాయ్‌ని తాకలేదు. సీజేఐపై దాడికి ప్రయత్నించిన లాయర్‌ను ఢిల్లీ మయూర్ విహార్‌కు చెందిన రాకేశ్ కిశోర్(71)గా గుర్తించారు. అతడిని కోర్టు గది నుంచి బలవంతంగా బయటకు తరలించారు. సనాతన ధర్మాన్ని కించపరిస్తే సహించబోనంటూ

(మిగతా 2వ పేజీలో)





### రాష్ట్రంలో ఫార్మా దిగ్గజం

## ఎల్ లిల్లీ భారీ పెట్టుబడి

**హైదరాబాద్‌లో మాన్యుఫాక్చరింగ్ హబ్**

**సీఎం రేవంత్‌తో భేటీ అనంతరం ఎల్ లిల్లీ ప్రకటన**

**దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో ఏర్పాటు**

**తయారీ కర్మాగారం, నాణ్యత కేంద్రం ద్వారా యువతకు ఉద్యోగాలు**

**డయాబెటిస్, కేన్సర్, ఒబెసిటీ, అల్జీమర్స్, ఇమ్యూన్ వ్యాధులకు కొత్త ఔషధాలు, కొత్త ఆవిష్కరణలు**

**ఆగస్టు 4న హైదరాబాద్‌లో ఎల్ లిల్లీ జీసీసీని ప్రారంభించిన సీఎం**

**సంస్థ తాజా ప్రకటనతో గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా తెలంగాణ**

హైదరాబాద్: ఫార్మా రంగంలో ప్రపంచంలోనే దిగ్గజ కంపెనీ ఎల్ లిల్లీ తెలంగాణలో భారీ పెట్టుబడి పెడుతున్నట్లు ప్రకటించింది. దేశంలో తొలిసారిగా హైదరాబాద్‌లో తమ మాన్యుఫాక్చరింగ్ హబ్ (తయారీ కర్మాగారం)ను నెలకొల్పుతున్నట్లు వెల్లడించింది. దీని కోసం సుమారు రూ.9 వేల కోట్లు (ఒక బిలియన్ డాలర్లు) వెచ్చించేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. తద్వారా ప్రపంచ వ్యాప్తంగా తమ ఔషధాల సరఫరా సామర్థ్యాన్ని విస్తరించనుంది. సోమవారం ఎల్ లిల్లీ కంపెనీ ప్రతినిధులు ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ఎల్ లిల్లీ సంస్థ ప్రెసిడెంట్ ప్యాట్రిక్ జాన్సన్, సంస్థ ఇండియా ప్రెసిడెంట్ విన్సెలో టుకర్, పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి సంజయ్ కుమార్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ భేటీ అనంతరం తమ విస్తరణ ప్రణాళికలు, రాష్ట్రంలో భారీ పెట్టుబడులపై ఎల్ లిల్లీ కీలక ప్రకటన చేసింది. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో దేశంలో అధునాతన తయారీ

(మిగతా 2వ పేజీలో)



**సుప్రీంకోర్టు తీర్పు శుభపరిణామం**

టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

## మల్లన్న సాగర్ కాళేశ్వరంలో భాగం..కేసీఆర్ చెమటచుక్క

**ఓ దిక్కు కాళేశ్వరం ప్రాజెక్టు కూలిదంటున్నవ్.. మల్లన్నసాగర్ నుంచి నగరానికి నీళ్లిస్తనంటున్నవ్**

**ఎవరి చెవుల్లో పూలు పెడుతున్నవ్ రేవంత్‌రెడ్డీ?.. బీసీలకు న్యాయం చేసింది కేసీఆర్ ఒక్కరే**

**సంగమేశ్వర, బసవేశ్వర కోసం పాదయాత్ర. వట్‌పల్లి అలయ్‌బలయ్‌లో మాజీ మంత్రి హరీశ్**

సంగారెడ్డి అక్టోబర్ 6 : 'రేవంత్‌రెడ్డీ.. మల్లన్నసాగర్ ప్రాజెక్టును మీ తాత కట్టిండా? మీ అయ్య కట్టిండా? మల్లన్నసాగర్ కాళేశ్వ రంలో భాగం.. కాళేశ్వరం కేసీఆర్ చెమట చుక్కల్లోంచి వచ్చిన ప్రాజెక్టు.. అలాంటి ప్రాజెక్టు కూలిందని దుష్ప్రచారం చేస్తూనే మల్లన్నసాగర్ నుంచి రూ.8 వేల కోట్లతో హైదరాబాద్‌కు నీళ్లు తీసుకుపోతానంటవా? ఎవరి చెవుల్లో పూలు పెడదామనుకుం టున్నవ్? నువ్వు ఎన్ని సర్కస్ ఫీట్లు చేసినా ప్రజలు నమ్మరు' అంటూ

(మిగతా 2వ పేజీలో)



## హైకోర్టులోనే తేల్చుకోండి

**బీసీలకు 42% రిజర్వేషన్లపై తొలుత అక్కడే తేల్చుకోండి**

**సరైన న్యాయ ప్రక్రియను పాటించాల్సిందేనన్న సుప్రీం ధర్మాసనం**



న్యూఢిల్లీ: తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 9ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను విచారించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. హైకోర్టును కాదని నేరుగా తమ వద్దకు రావడాన్ని తప్పుబట్టింది. సరైన న్యాయ ప్రక్రియను పాటించాల్సిందేనంటూ, ముందు హైకోర్టుకు వెళ్లమని సూచించింది. పిటిషన్‌ను ఉపసంహరించుకునేందుకు అనుమతించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పన జీవోపై వంగా గోపాల్‌రెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలి సిందే. కాగా ఈ అంశంపై అత్యవసర విచారణ జరపాలని ఆయన కోరారు. అయితే సోమవారం జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం దీనిపై విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 కింద దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను విచారణకు స్వీకరించాలని కోరారు. ఈ అంశంపై ఇప్పటికే హైకోర్టులో రెండు కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, మరికొద్ది రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ రానుండటంతో అత్యవసరంగా విచారించాలని అభ్యర్థించారు. ఆయన కేసు వివరాల్లోకి వెళ్ళకముందే, జస్టిస్ విక్రమ్‌నాథ్ ఆయన్ను అడ్డుకున్నారు. 'ముందు మీరు ఆర్టికల్ 32 కింద ఇక్కడికి ఎందుకు వచ్చారో చెప్పండి?'అని సూటిగా ప్రశ్నించారు. అయినప్పటికీ ఆయన ధర్మాసనాన్ని ఒప్పించేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. తమ క్లయింట్‌ను ఇబ్బంది పెట్టేందుకే తెలంగాణ ప్రభుత్వం పని దినాల్లో చివరి రోజైన శుక్రవారం నాడు కీలకమైన సర్క్యులర్ జారీ చేసిందంటూ వాదించారు. తాము అత్యవసర విచారణ కోసం సాయంత్రం 6 గంటలకు హైకోర్టు న్యాయమూర్తి నివాసానికి కూడా వెళ్లా మని, కానీ అక్కడ ఉపశమనం లభించలేదని నివేదించారు. ఇక 9వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని, ఇప్పుడు కోర్టు జోక్యం చేసుకోకపోతే తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. దీంతో జస్టిస్ విక్రమ్‌నాథ్ జోక్యం చేసుకున్నారు. 'ముందు మీరు ఆ అడ్డంకిని దాటండి, ఆ తర్వాతే కేసు యోగ్యతపై (మెరిట్స్) మేము వాదనలు వింటాం'అని

(మిగతా 2వ పేజీలో)

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సై

అభ్యర్థిని ప్రకటించి ముందంజలో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ

త్వరలోనే తమ అభ్యర్థులను ప్రకటించేందుకు కాంగ్రెస్, బీజేపీ కసరత్తు

ఎంఐఎం తీసుకునే నిర్ణయంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి

హైదరాబాద్: రాష్ట్రంలో మరో రసవత్తర రాజకీయ పోరుకు తెరలేచింది. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేయడంతో అన్ని ప్రధాన రాజకీయ పక్షాలు దీనిపై దృష్టి కేంద్రీకరించాయి. ఈ ఎన్నికల్లో త్రిముఖ పోటీ ఉండేందుకే ఎక్కువ అవకాశం ఉంది. సిట్టింగ్ పార్టీ బీఆర్ఎస్, అధికార కాంగ్రెస్‌తో పాటు బీజేపీ బరిలో ఉండే అవకాశాలున్నాయి. అయితే అభ్యర్థుల ఎంపిక, ఎంఐఎం తీసుకునే నిర్ణయాన్ని బట్టి ఈ లెక్కలు మారతాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**కంటోన్మెంట్‌ను కైవసం చేసుకున్నట్టే..**

అధికార కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను ప్రతిష్టాత్మకంగా భావి స్తోంది. హైదరాబాద్‌లో పార్టీ బలహీన పడిందనే అంచనాల మధ్య అధికా రంలోకి వచ్చిన తర్వాత జరిగిన కంటో న్మెంట్ ఉప ఎన్నికను గెలుచుకున్న ఆ పార్టీ.. జూబ్లీహిల్స్‌లోనూ గెలుపే మం త్రంగా ముందుకెళ్లనుంది. ఎం రేవంత్, టీపీసీసీ చీఫ్ బి.మహేశ్‌కుమార్‌గౌడ్‌లు దీనిపై ఇప్పటికే ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. మంత్రులు

(మిగతా 2వ పేజీలో)



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సై

గడ్డం వివేక్, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్‌లతో పాటు పెద్ద సంఖ్యలో కార్పొరేషన్ చైర్మన్లు, సీనియర్ నేతలు రంగంలోకి దిగి పని మొదలు పెట్టారు. బీసీ అభ్యర్థిని నిలబెట్టాలనే ఆలోచనతో పార్టీ నేతలు నవీన్ యాదవ్, బొంతు రామ్మోహన్, అంజన్ యాదవ్‌ల పేర్లను పరిశీలిస్తోంది. అయి తే ఏఐసీసీకి పంపిన జాబితాలో కార్పొరేటర్ సీఎన్ రెడ్డి పేరు ఉండటం గమనార్హం.

**రేసులో 'కారు'జోరు**

నియోజకవర్గంలో ఉన్న పార్టీ సంస్థాగత బలంతో పాటు, మాగంటి గోపీనాథ్ కుటు ంబంపై ఉన్న సానుభూతి, ప్రభుత్వంపై ఉన్న ఎంతో కొంత వ్యతిరేకత సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకునేలా చేస్తుందని బీఆర్ఎస్ అంచనా వేస్తోంది. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ భార్య సునీతను అభ్యర్థిగా ఇప్పటికే ఖరారు చేయడం ద్వారా మిగిలిన పక్షాల కంటే ముందంజలో ఉంది. పార్టీ సీనియర్ నేతలతో పలు దఫాలుగా భేటీ అయిన కేసీఆర్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అనుసరించాల్సిన వ్యూహంపై దిశా నిర్దేశం చేశారు. తాజాగా షెడ్యూలు వెలువడిన నేపథ్యంలో మంగళవారం ఎర్రవల్లి నివాసంలో కీలక భేటీ నిర్వహిస్తున్నట్లు సమాచారం. కాగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సుమారు నెల రోజుల నుంచే పార్టీ కేడర్‌ను సన్నద్ధం చేసే పనిలో ఉన్నా రు. ఎన్నికల ప్రచారాన్ని సమన్వయం చేసే ందుకు ఆరు డివిజన్లకు పార్టీ ఇన్‌చార్జిలను ఇప్పటికే నియమించారు.

**హైదరాబాద్‌లో సత్తా చాటేందుకు..**

జీహెచ్ఎంసీ ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో హైదరాబాద్‌లో సత్తా చాటేందుకు వచ్చిన మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, హిందుత్వ ఎజెండాతో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాలు, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు, బీఆర్ఎస్ బలహీనతలను ఆసరాగా చేసుకుని జూబ్లీహిల్స్‌పై కాషాయ జెండా ఎగురవేయాలని కమలనాథులు ఆశపడుతున్నారు. ఈ పార్టీ




టికెట్ కోసం గత ఎన్నికల్లో పోటీ చేసిన లంకెల దీపక్‌రెడ్డితో పాటు, అట్లూరి రామకృష్ణ, జూటూరి కీర్తిరెడ్డి, వీరపనేని పద్మ, బండా రు విజయలక్ష్మీ, సినీనటి జయసుధ, ఆకుల విజయ పోటీ పడుతున్నారు. ఒకట్రెండు రోజుల్లో రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు ఆధ్వర్యంలో రాష్ట్ర ఎన్నికల కమిటీ సమావేశమై అభ్యర్థిని ప్రకటించనున్నట్లు సమాచారం. కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో జూబ్లీహిల్స్ ఉండడంతో ఈ ఎన్నిక ఆయనకు ప్రతిష్టాత్మకంగా మారింది. ఎంఐఎం కార్యాచరణపై మాత్రం ఇంతవరకు స్పష్టత రావడం లేదు. గత ఎన్నికల్లో పోటీ చేయడం ద్వారా కాంగ్రెస్ అభ్యర్థి ఓటమికి కారణమైన మజ్లిస్ ఈసారి ఏం చేస్తుందన్నది ఆసక్తికరంగా మారింది. ఇక సీపీఐ, సీపీఎం, జనసమితిలు అధికార కాంగ్రెస్ వైపే నిలబడే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

# సీజేఐపై దాడికి లాయర్ యత్నం



రాకేశ్ కిశోర్ నినాదాలు చేయడం గమనార్హం. త నపై జరిగిన దాడి యత్నంపై జస్టిస్ గవాయ్ స్పందించారు. ఇలాంటి ఘటనలు తనపై ఏమా త్రం ప్రభావం చూపబోవని తేల్చిచెప్పారు. దాడులకు భయపడే ప్రసక్తే లేదంటూ పరోక్షంగా స్పష్టంచేశా రు. దాడి యత్నం తర్వాత కూడా కేసుల విచారణ ను ఆయన యథాతథంగా కొనసాగించడం విశేషం సుప్రీంకోర్టులో జస్టిస్ గవాయ్, జస్టిస్ కె.వినోద్ చంద్రన్‌తో కూడిన ధర్మాసనం వేర్వేరు కేసుపై విచారణ నిర్వహిస్తుండగా, అక్కడే ఉన్న లాయర్ రాకేశ్ కిశోర్ వారిద్దరూ కూర్చున్న వేదిక వద్దకు దూసుకొచ్చాడు. తన కాలికున్న బూటు తీసి న్యాయమూర్తులపైకి విసిరేందుకు ప్రయత్నించాడు. గమనించిన సెక్యూరిటీ సిబ్బంది మధ్యలోనే అడ్డుకుని బయటకు లాక్కెళ్లారు. సుప్రీంకోర్టు రిజిస్ట్రార్ జనరల్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు.

**విష్ణు దేవుడి విగ్రహంపై వ్యాఖ్యల వివాదం**

మధ్యప్రదేశ్‌లోని ఖజురహోలో ఉన్న విష్ణు దేవుడి విగ్రహంపై దాఖలైన పి టిషన్ విషయంలో చేసిన వ్యాఖ్యలే జస్టిస్ గవాయ్‌పై దాడి యత్నానికి కారణం కావొచ్చని న్యాయవాద వర్గాలు భావిస్తున్నాయి. ఖజురహోలోని జవేరీ టెంపుల్‌ను మళ్లీ నిర్మించి, ఏడు అడుగుల విష్ణు దేవుడి విగ్రహాన్ని నెలకొల్పేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్ జస్టిస్ గవాయ్ తిరస్కరించారు. 'మీరు ఏం కోరుకుంటున్నారో వెళ్లి ఆ దేవుడినే అడగండి. విష్ణు దేవుడికి మీరు నిజమైన భక్తులైతే అక్కడికే వెళ్లి ప్రార్థించండి. కొంతసేపు ధ్యానం కూడా చేయండి" అని పిటిషనర్‌కు సూచించారు. ఈ వ్యాఖ్యలపై సర్వత్రా విమర్శలు వచ్చాయి.

**లాయర్‌పై సస్పెన్షన్ వేటు**

సాక్షాత్తూ సీజేఐపైనే బూటు విసిరేందుకు ప్రయత్నించిన లాయర్ రాకేశ్ కిశోర్‌పై బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(బీసీఐ) తక్షణమే చర్యలు తీసుకుంది. అతడిపై సస్పెన్షన్ వేటు వేస్తున్నట్లు ప్రకటించింది. లెసెన్స్‌ను రద్దు చేసింది.

**సుప్రీంకోర్టులో షాకింగ్ ఘటన..!.. రాజ్యాంగంపై దాడి: సోనియా**

జస్టిస్ గవాయ్‌పై బూటుతో దాడిచేసేందుకు ప్రయత్నించడాన్ని కాంగ్రెస్ సీని యర్ నేత సోనియా గాంధీ తీవ్రంగా ఖండించారు. ఈ ఘటన సిగ్గుచేటు, మతిలేని చర్య అని పేర్కొన్నారు. ఇది మన రాజ్యాంగంపై, న్యాయ వ్యవస్థపై దాడేనని వ్యాఖ్యానించారు. విద్వేషం, ఉన్మాదం మన సమాజం చుట్టూ ఆవరించుకొని ఉన్నాయని చెప్పడానికి ఈ ఘటనే నిదర్శనమని పేర్కొన్నారు. ఈ మేరకు సోని యా ఒక ప్రకటన విడుదల చేశారు.

**జస్టిస్ గవాయ్‌కి ప్రధాని మోదీ ఫోన్**

న్యూఢిల్లీ: జస్టిస్ బి.ఆర్.గవాయ్‌పైకి లాయర్ బూటు విసిరేందుకు ప్రయత్నించడాన్ని ప్రధాని మోదీ తీవ్రంగా ఖండించారు. ఈ ఘటన ప్రతి ఒక్క భారతీయుడిని ఆగ్రహానికి గురి చేసిందని పేర్కొన్నారు. మన సమాజంలో ఇలాంటి అనుచిత ధోరణులకు స్థానం లేదని తేల్చిచెప్పారు. ఈ మేరకు మోదీ సోమవారం 'ఎక్స్'లో పోస్టు చేశారు. జస్టిస్ గవాయ్‌తో ఫోన్‌లో మాట్లాడానని పేర్కొన్నారు. లాయర్ చర్య పట్ల పూర్తి సంయమనం పాటించినందుకు జస్టిస్ గవాయ్‌ని ప్రశంసించానని వెల్లడించారు. న్యాయ వ్యవస్థ విలువలను, రాజ్యాంగ స్ఫూ ర్తిని బలోపేతం చేయడానికి ఆయన కట్టుబడి ఉన్నట్లు దీన్నిబట్టి స్పష్టమవుతోందని ప్రధాని ఉద్ఘాటించారు.

# రెండు దశల్లో బిహార్ ఎన్నికలు

## అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

**నవంబర్ 6న మొదటి దశ, 11న రెండో దశ పోలింగ్**

**నవంబర్ 14వ తేదీన ఓట్ల లెక్కింపు.. ఎస్ఐఆర్‌తో ఓటర్ల జాబితా శుద్ధీకరణ**

**69 లక్షల పేర్లు తొలగించాం .. అన్ని ఎన్నికలకు తల్లిలాంటివి బిహార్ ఎన్నికలు**

**ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్**



న్యూఢిల్లీ: బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికల రణరంగానికి తెరలేచింది. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) తర్వాత జరుగుతున్న ఈ ఎన్నికలపై అందరి దృష్టి కేంద్రీకృతమైంది. కేంద్రం ఎన్నికల సంఘం సోమవారం ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించింది. రెండు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్న ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ వెల్లడించారు. ఆయన ఢిల్లీలో మీడియా సమావేశంలో మాట్లాడారు. మొత్తం 243 స్థానాలకు గాను.. మొదటి దశలో నవంబర్ 6న 121 స్థానాలకు, రెండో దశలో నవంబర్ 11న 122 స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు వివరించారు. నవంబర్ 16 నాటికి మొత్తం ఎన్నికల ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటనలో బిహార్‌లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి(ఎంసీసీ) తక్షణమే అమల్లోకి వచ్చింది. నామినేషన్ల ప్రక్రియ మొదటి దశ పోలింగ్‌కు అక్టోబర్ 17న, రెండో దశ పోలింగ్‌కు అక్టోబర్ 20న ప్రారంభమవుతుంది. రాష్ట్రంలో 7.43 కోట్ల మంది ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోబోతున్నారు. ఎస్ఐఆర్‌ను ఓటర్ల జాబితా శుద్ధీకరణగా జ్ఞానేశ్ కుమార్ అభివర్ణించారు. ఈ ప్రక్రియ ద్వారా దాదాపు 69 లక్షల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించినట్లు చెప్పారు. అయితే, భారత పౌరసత్వం లేనికారణంగా ఎన్ని పేర్లు తొలగించారో ఆయన బయటపెట్టలేదు. మరణాలు, పౌరసత్వం లేకపోవడం, ఇతర రాష్ట్రాలకు శాశ్వతంగా వలస వెళ్లడం వంటి కారణాలతో పేర్లు తొలగించినట్లు స్పష్టంచేశారు.

**8 అసెంబ్లీ స్థానాలకు వచ్చేనెల 11న ఉప ఎన్నికలు**

తెలంగాణ, రాజస్తాన్, పంజాబ్, జార?ండ్, ఒడిశా, మిజోరం తదితర రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న 8 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. నవంబర్ 11న ఉప ఎన్నికలు నిర్వహించనున్నట్లు పేర్కొంది. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు ప్రారంభించనున్నట్లు తెలిపింది.

**పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ**

బిహార్ ఎన్నికలు అన్ని ఎన్నికలకు తల్లిలాంటివని జ్ఞానేశ్ కుమార్ వ్యాఖ్యానించారు. బిహార్ ఎన్నికల్లో 17 సంస్కరణలు చేపడుతున్నామని, దేశవ్యాప్తంగా వీటిని అమలు చేస్తామని పునరుద్ఘాటించారు. దేశ ఎన్నికల చరిత్రలో బిహార్ ఎన్నికలు అత్యంత పారదర్శకంగా జరిగిన ఎన్నికల్లో ఒకటిగా రికార్డుకెక్కబోతున్నాయని చెప్పారు. ఓటర్ల జాబితా శుద్ధీకరణ విషయంలో మొత్తం దేశానికి బిహార్ ఒక మార్గం చూపిందని అన్నారు. రాజకీయ పార్టీల విజ్ఞప్తి మేరకు.. బిహార్‌లో ఈవీఎంల చివరి రెండు రౌండ్ల కౌంటింగ్ కంటే ముందే పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు పూర్తిచేస్తామని వివరించారు.

మహిళలు ఓటు వేసే సమయంలో బురా? లేదా తలపై ముసుగు ధరించవచ్చా? అని ప్రశ్నించగా, ఓటర్ల గుర్తింపును నిర్ధారించే విషయంలో మార్గదర్శకాలు కచ్చితంగా అమలు చేస్తామని జ్ఞానేశ్ కుమార్ బదులిచ్చారు. పోలింగ్ కేంద్రాల వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు విధుల్లో ఉంటారని, మహిళా ఓటర్ల గుర్తింపును వారు తనిఖీ చేస్తారని వెల్లడించారు. రాష్ట్రంలో 250 పోలింగ్ బూత్‌ల పరిధిలో పోలీసులు గుర్రాలపై పెట్రోలింగ్ నిర్వహిస్తారని తెలియజేశారు. 197 పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వర్తించే సిబ్బంది పడవలపై అక్కడికి చేరుకుంటారని చెప్పారు. ఎన్నికలకు సిద్ధం కావడం దగ్గర్నుంచి, ఓట్ల లెక్కింపు దాకా.. మొత్తం 17 సంస్కరణలు చేపట్టబోతున్నామని మరోసారి స్పష్టంచేశారు. ఇతర రాష్ట్రాల ఎన్నికల్లోనూ వీటిని అమలు చేస్తామన్నారు.

**తొలిసారిగా 'ఈసీఐ నెట్'**

ఎన్నికల్లో పారదర్శకతను మరింత పెంచడానికి ఎన్నికల సంఘం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా మొట్టమొదటిసారిగా బిహార్ ఎన్నికల్లో 'ఈసీఐ నెట్'ను ప్రవేశపెడుతోంది. ఎన్నికల సంఘానికి సంబంధించిన 40కిపైగా యాప్‌లను ఒకే వేదికపైకి తీసుకొస్తూ ఈసీఐ నెట్‌ను రూపొందించారు. ఇదొక డిజిటల్ ప్లాట్‌ఫామ్. ఇది 'మదర్ ఆఫ్ ఆల్ యాప్స్' అని చెబుతున్నారు. బూత్ లెవెల్ అధికారులు, చీఫ్ ఎలక్టోరల్ అధికారులు సహా ఎన్నికల విధుల్లో ఉండే సిబ్బంది దీన్ని వినియోగించుకుంటారు. ఓటర్ మేనేజ్‌మెంట్, కమ్యూనికేషన్, రిపోర్టింగ్ తదితర పనులు దీనిద్వారా నిర్వహిస్తారు. ఫలితంగా వారిమధ్య సమన్వయం పెరుగుతుంది. ఎన్నికలకు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలిసిపోతుంది. మొత్తానికి ఎన్నికల నిర్వహణ సులభంగా మారుతుంది. ఓటర్లు కూడా ఈ వేదికను వాడుకోవచ్చు. పోలింగ్ విషయంలో ఏమైనా సమస్యలు ఉంటే యాప్ ద్వారానే ఫిర్యాదు చేయొచ్చు. కౌంటింగ్ స్టేటస్ తెలుసుకోవచ్చు. తొలుత బిహార్‌లో.. అనంతరం దేశమంతటా ఈసీఐ నెట్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు.

## హైకోర్టులోనే తేల్చుకోండి

న్యాయమూర్తి తేల్చి చెప్పారు. హైకోర్టులో అనుకూలమైన ఉత్తర్వులు రానంత మాత్రాన, సుప్రీంకోర్టును ప్రత్యామ్నాయంగా వాడుకోవాలని చూడటాన్ని ధర్మాసనం తప్పుబట్టింది. న్యాయవాదిని ఉద్దేశించి.. 'మీ క్లయింట్లకు మీరు సరైన సలహా ఇచ్చి ఉండాల్సింది..'అని జస్టిస్ విక్రమ్‌నాథ్ వ్యాఖ్యానించారు. పిటిషన్‌ను ఉపసంహరించుకునేందుకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. హైకోర్టును ఆశ్రయి ంచేందుకు స్వేచ్ఛ ఇచ్చారు. ఈ పరిణామంతో తెలంగాణ ప్రభుత్వం తరఫున వాదనలు వినిపించేందుకు సిద్ధమైన సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీకి ఆ అవసరం లేకుండా పోయింది. కాగా సుప్రీం నిర్ణయంతో రాష్ట్ర ప్రభుత్వానికి తాత్కాలికంగా ఊరట లభించినట్టయ్యింది. సుప్రీంకోర్టులో పిటిషన్ నేపథ్యంలో సోమవారం ఏం జరుగుతుందో, కోర్టు ఏం చెబుతుందో, స్థానిక ఎన్నికలు జరుగుతాయో లేదో అనే ఉత్కంఠ నెలకొంది. సర్వోన్నత న్యాయస్థానం పిటిషన్‌ను విచారించేందుకు నిరాకరించడంతో ఇక ఈ నెల 8వ తేదీన హైకోర్టులో జరిగే విచారణ, తీర్పు కీలకంగా మారనుంది.

## రాష్ట్రంలో ఫార్మా దిగ్గజం ఎల్ లిల్లీ భారీ పెట్టుబడి

యూనిట్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది.హైదరాబాద్‌లో ఏర్పాటు చేసే మాన్యుఫాక్చరింగ్, క్వాలిటీ హబ్ తమకు అత్యంత కీలకమని ఎల్ లిల్లీ కంపెనీ ప్రకటించింది. 'సంస్థ హైదరాబాద్ నుంచి దేశంలో ఉన్న ఎల్ లిల్లీ కాంట్రాక్ట్ మాన్యుఫాక్చరింగ్ నెట్‌వర్క్‌కు సాంకేతిక పర్యవేక్షణ, నాణ్యత నియంత్రణ, అధునాతన సాంకేతిక సామర్థ్యాలను అందిస్తుంది. కొత్త హబ్ ఏర్పాటుతో తెలంగాణతో పాటు దేశంలో ఫార్మా రంగంలో పని చేస్తున్న వేలాది మంది ప్రతిభావంతులకు ఉద్యోగావకాశాలు లభిస్తాయి. త్వరలో కెమిస్టులు, అనలిటికల్ సైంటిస్టులు, క్వాలిటీ కంట్రోల్, మేనేజ్‌మెంట్ నిపుణులు, ఇంజనీర్ల నియామకాలు చేపడతాం..' అని తెలిపింది. 'అమెరికాకు చెందిన ఎల్ లిల్లీ 150 ఏళ్లుగా ప్రపంచ వ్యాపంగా ఔషధాల తయారీ రంగంలో విశేషమైన సేవలను అందిస్తోంది. ఈ క్రమంలో మేక్ ఇన్ ఇండియా లక్ష్యానికి అనుగుణంగా దేశంలో తొలిసారిగా ఏర్పాటు చేస్తున్న ఈ అధునాతన యూనిట్ తెలంగాణను అత్యాధునిక ఆరోగ్య పెట్టుబడుల గమ్యస్థానంగా నిలబెడుతుంది. ప్రధానంగా డయాబెటిస్, ఓబెసిటీ, అల్జీమర్స్, క్యాన్సర్, ఇమ్యూన్ వ్యాధులకు సంబంధించిన ఔషధాలు, కొత్త ఆవిష్కరణలపై ఈ కంపెనీ పని చేస్తుంది. భారత్‌లో ఇప్పటికే గురుగ్రామ్, బెంగళూరులో ఎల్ లిల్లీ కంపెనీ కార్యకలాపాలున్నాయి..' అని సంస్థ ప్రతినిధులు వివరించారు. ఫార్మా కంపెనీలను ప్రోత్సహించే ఫార్మా పాలసీని రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా వెల్లడించారు. జీనోమ్ వ్యాలీలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. జీనోమ్ వ్యాలీకి కావాల్సిన సాంకేతిక సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. 'హైదరాబాద్‌లో ఆగస్టు 4న ఎల్ లిల్లీ తన గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను ప్రారంభించింది. విస్తరణలో భాగంగా భారీ పెట్టుబడులకు ముందుకు రావటం తెలంగాణకు గర్వ కారణం. పెట్టుబడులతో వచ్చే కంపెనీలు, పరిశ్రమలకు మా ప్రభుత్వం అన్ని రకాలుగా మద్దతు ఇస్తుంది. హైదరాబాద్ ఇప్పటికే ఫార్మా హబ్‌గా పేరొందింది. ఎల్ లిల్లీ పెట్టుబడితో ఇప్పుడు ప్రపంచం దృష్టిని కూడా ఆకర్షిస్తుంది. 1961లో ఐడీపీఎల్ స్థాపించినప్పటి నుంచే హైదరాబాద్ దిగ్గజ ఫార్మా కంపెనీలకు చిరునామాగా మారింది. ప్రస్తుతం 40 శాతం బల్క్ డ్రగ్స్ హైదరాబాద్‌లోనే ఉత్పత్తి అవుతున్నాయి. కోవిడ్ వ్యాక్సిన్లు ఇక్కడే తయారయ్యాయి..' అని సీఎం చెప్పారు. హైదరాబాద్‌లో ఎల్ లిల్లీ పెట్టుబడులు తెలంగాణలో పరిశ్రమల విస్తరణ తీరును ప్రతిబింబిస్తుందని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పు శుభపరిణామం

### టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

హైదరాబాద్: బీసీ రిజర్వేషన్ల విషయంలో సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి ఊరట దక్కింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నేతలు స్పందిస్తున్నారు. సుప్రీంకోర్టు తీర్పు శుభపరిణామం అంటూ కామెంట్స్ చేస్తున్నారు. హైకోర్టులో కూడా ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వస్తుందని ఆశిస్తున్నట్టు తెలిపారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ..'సుప్రీంకోర్టు తీర్పు శుభ పరిణామం. 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఆపాలని సుప్రీంకోర్టులో వేసిన కేసును కోర్టు కొట్టి వేయడాన్ని స్వాగతిస్తున్నాం. కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చే విషయంలో అన్ని రకాలుగా పోరాటాలు చేసి సాధిస్తాం. ఇప్పటికే ప్రభుత్వం మూడు చట్టాలు, ఒక ఆర్డినెన్స్ ఒక జీవో ఇచ్చి బీసీ రిజర్వేషన్లు అమలు చేసేందుకు కృషి చేసింది. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌లు రిజర్వేషన్ల అమలు కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. ఎనిమిదో తేదీన హైకోర్టులో కూడా ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వస్తుందని ఆశిస్తున్నాము. బీసీలకు రాజకీయంగా 42 శాతం రిజర్వేషన్లు అమలు కోసం అన్ని వర్గాలు ప్రభుత్వానికి సహకరించాలి' అని కోరారు. మరోవైపు.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ..'ప్రభుత్వం తరపున బలమైన వాదనలు వినిపించాం. ఈ క్రమంలో ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వేసిన పిటిషన్ కొట్టేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం. రిజర్వేషన్ల కోసం జీవో కూడా విడుదల చేశాం' అని చెప్పుకొచ్చారు.

## మల్లన్న సాగర్

## కాళేశ్వరంలో భాగం..కేసీఆర్ చెమటచుక్క

మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పోయి.. మళ్లీ కేసీఆర్ రావాలని తెలంగాణ సమాజం కోరుకుంటున్నదని చెప్పారు. అందోలు మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా వట్‌పల్లిలో జరిగిన ఆలయ్‌బలయ్ కార్యక్రమంలో హరీశ్ మాట్లాడారు. ఆరు గ్యారెంటీలతో గారడీ చేసి అధికారంలోకి వచ్చాక సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలను అడుగడుగునా మోసం చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తంచేశారు. రూ.1.50 లక్షల కోట్లతో ఫ్యూచర్‌సిటీ, రూ.5 వేల కోట్లతో రోడ్డు, లక్ష కోట్లతో మూసీ సుందరీకరణ, రూ.8 వేల కోట్లతో మల్లన్నసాగర్ నుంచి హైదరాబాద్‌కు నీళ్లు తెస్తానని చెప్తున్న రేవంత్‌రెడ్డి.. గ్రామీణ ప్రాంతాల్లో కనీసం రోడ్లు ఎందుకు వేయటం లేదని ప్రశ్నించారు. కమీషన్లు వచ్చే పనులనే చేస్తున్న రేవంత్‌రెడ్డి, ప్రజలకు పనికొచ్చే పనులను మాత్రం చేయడం లేదని మండిపడ్డారు. స్థానిక ఎన్నికల్లో ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను రైతులు, మహిళలు, మైనార్టీలు నిలదీయాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని, రాష్ట్రంలోని అన్ని జడ్పీ స్థానాలను బీఆర్ఎస్ కైవసం చేసుకుంటుందని స్పష్టంచేశారు. సర్వేలు కూడా ఇదే విషయం చెప్తున్నాయని వెల్లడించారు. 42 శాతం రిజర్వేషన్ల విషయంలో బీసీలను రేవంత్‌రెడ్డి మోసం చేస్తున్నాడని హరీశ్‌రావు విమర్శించారు. ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఊగిసలాట కొనసాగుతున్నదని చెప్పారు. రేవంత్‌రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చే అవకాశమే కనిపించటం లేదని తెలిపారు. బీసీలకు అన్ని విధాలా న్యాయం చేసింది కేసీఆర్ ప్రభుత్వమేనని గుర్తుచేశారు. గీతకార్మికులకు వైన్ షాపుల్లో రిజర్వేషన్ కల్పించారని చెప్పారు. వైన్‌షాపుల్లో గీతకార్మికులకు 25 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి రేవంత్‌రెడ్డి మోసం చేశాడని విమర్శించారు. ఈ విషయమై ప్రభుత్వాన్ని గీతకార్మికులు నిలదీస్తే ఊల్టా కేసులు పెట్టి జైలుపాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. వడ్లకు మద్దతు ధర విషయంలో బీజేపీ అన్యాయం చేస్తున్నదని, కేవలం ఉత్తర భారదేశం కోసమే ఆ పార్టీ పనిచేస్తున్నదని చెప్పారు. బీఆర్ఎస్‌కు తెలంగాణ ప్రజలకు పేగు బంధం ఉంటుందని, కేసీఆర్ ఒక్కరే తెలంగాణకు శ్రీరామరక్ష అని స్పష్టంచేశారు. తెలంగాణలోని అన్నివర్గాల ప్రజల కోసం కేసీఆర్ ఆలోచిస్తే రేవంత్‌రెడ్డి మాత్రం ఢిల్లీకి మూటలు మోయడంపైనే దృష్టిపెట్టారని ఎద్దేవాచేశారు. పోలీసులు బెదిరించినా.. అక్రమంగా కేసులు బనాయించినా వారి పేర్లు పింక్ బుక్కులో రాసిపెట్టుకోవాలని పార్టీ శ్రేణులకు సూచించారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక వారి సంగతి చెప్తామని హెచ్చరించారు. 'ఇప్పుడు ఎవర్ని కదిలించినా ఒక్కటే చెప్తున్నరు.. అది రేవంత్‌రెడ్డికి అర్థమైందో? లేదో? తెల్వది. ఎవరిని కదిపినా కేసీఆరే కావాలంటున్నరు. తెలంగాణ పార్టీ ఉంటేనే మంచిదంటున్నారు' అని వివరించారు.

# పద్మశాలీల ఐక్యతతోనే రాజ్యాధికారం

### కమర్తపు మురళి రాష్ట్ర అధ్యక్షుడు తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం



హైదరాబాదు వార్త మిర్రర్ ప్రతినిధి : – ఎల్బీనగర్ సర్కిల్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొత్తపేట లోని ఆ సంఘ కార్యాలయంలో ఈనెల 12 న నిర్వహించే 23వ దసరా మేళా ఉత్సవాల గురించి ఎల్బీనగర్ సర్కిల్ అధ్యక్షుడు పున్న గణేష్ నేత అధ్యక్షతన సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కమర్తపు మురళి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ 22 సం.ల నుండి క్రమం తప్పకుండా, పద్మశాలీల అభివృద్ధి కొరకు ప్రతి సంవత్సరం మేళాను నిర్వహించడం చాలా గొప్ప విషయమని అన్నారు. ఈ మేళాల ను నిర్వహించడం ద్వారా పద్మశాలీల ఐఖ్యత, పెంపొందించుకోవడం ద్వారా సమాజంలో ఆర్థికంగా రాజకీయంగా అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందన్నారు. రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక సంఖ్యలో పోటీ చేసి పద్మశాలీల సత్తా చూపించాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి కలయికల ద్వారా పద్మశాలీల ఆత్మ విశ్వాసం పెంపొందించుటకు మాత్రమే గాకుండా ఐక్యతకు కూడా తోడ్పడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ విధమైన దసరా మేలాలలో మనం అధిక సంఖ్యలో పాల్గొని రాజకీయ పార్టీలకు మన బలం ఏంటో చూపించాలని పిలుపునిచ్చారు . పద్మశాలీల ఐక్యతతోనే రాజ్యాధికారం సాధించుకోవచ్చని అన్నారు. అక్టోబర్ 12 న వనస్థలిపురంలోని హరిణి వనస్థలి ఎకో పార్కు లో దసరా మేళ ఎంతో ఆహ్లాద కరమైన వాతావరణంలో జరిగే ఈ ఆత్మీయ సమ్మెళనానికి రాష్ట్రంలో పద్మశాలీయులంతా పెద్ద ఎత్తున హాజరు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దసరా మేళ కమిటీ చైర్మన్ కౌకుంట్ల రవితేజ, అఖిలభారత పద్మశాలి సంగం మీడియా మీడియా విభాగం జాతీయాధ్యక్షులు అవ్వారి భాస్కర్ , తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు గుంటక రూప సదాశివ్, గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు కత్తుల సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

## ఖబడ్దార్ బిసి వ్యతిరేకుల్లారా: సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఉప్పరి శేఖర్ సగర




యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : తెలంగాణ లో 42 శాతం రిజర్వేషన్లు అమలు కాకుండా అడ్డుతగులుతున్న బిసి వ్యతిరేకులకు తగిన స్థాయిలో బిసి సమాజం బుద్ధి చెబుతుందని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఉప్పరి శేఖర్ సగర అన్నారు. బిసి సంక్షేమ సంఘం ఆద్వర్యంలో సోమవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన అత్యవసర సమావేశంలో హాజరై మాట్లాడారు. రాజకీయంగా కనీసం గ్రామ సర్పంచులు కూడా కాకుండా అడ్డుకోవడం ఎక్కడి ప్రజాస్వామ్యమని ఆయన ప్రశ్నించారు. అన్ని రాజకీయ పార్టీల నాయకత్వాలు బిసి లకు అన్యాయమే చేస్తున్నాయని ఆరోపించారు. బిసి ల రిజర్వేషన్ లను అడ్డుకునే వారిని వదిలిపెట్టమని హెచ్చరించారు. తెలంగాణ బిసి కులసంఘాల జేఏసీ చైర్మన్ కుందారపు గణేశాచారి అధ్యక్షత జరిగిన ఈ సమావేశానికి జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బర్ల మణిమంజరి సగర, తెలంగాణ సగర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మోడల ఆంజనేయులు సగర తదితరులు పాల్గొన్నారు.

## త్రిపురారం మిని గురుకులం, పిహెచ్సిలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మిక తనిఖీలు





మిర్యాలగూడ అక్టోబర్ 6:-( వార్త మిర్రర్) నల్గొండ జిల్లా త్రిపురారం మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన బాలికల సంక్షేమ మినీ గురుకులాన్ని, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా గిరిజన బాలికల సంక్షేమ మినీ గురుకులాన్ని తనిఖీ చేసి సెలవుల తర్వాత పాఠశాలకు వచ్చిన విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. వారి పేర్లు, వివరాలు ఇష్టం ఉన్న సబ్జెక్టులు తదితర అంశాలను ముచ్చటించారు. బాగా చదువుకోవాలని విద్యార్థులకు చెప్పారు. పిల్లలకు చాక్లెట్లు పంపిణీ చేశారు.విద్యార్థులు తరగతి గదిలో చదువుకోవడమే కాకుండా అక్కడే నేలపై పడుకుంటున్నారని తెలుసుకుని తక్షణమే 100 పరుపులను నల్గొండ నుండి పంపిస్తానని కలెక్టర్ చెప్పారు. మినీ గురుకులంలో నిర్మాణంలో ఉన్న ఆదనపు తరగతి గదులను ఆమె పరిశీలించారు. సాధ్యమైనంత త్వరగా అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. మినీ గురుకులం గ్రౌండ్ లోతుగా ఉందని, మట్టి కావాలని ప్రిన్సిపాల్ భారతి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి డాక్టర్లు, సిబ్బందితో మాట్లాడారు. అంతేకాక ఫార్మసీలో ఉన్న మందుల స్టాక్, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి వస్తున్న పేషెంట్లు, వారికి అందిస్తున్న చికిత్స, రిజిస్టర్లు, రిపోర్టుల వివరాలను పరిశీలించారు. నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, మినీ గురుకులం ప్రిన్సిపల్ భారతి, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్, తహసిల్దార్ ప్రమీల ,ఎంపీడీఓ విజయకుమారి ఉన్నారు.

# దుర్గామాత వెండి నాణెం వేలం పాట 2,50,000..

### వేలం పాట లో విజేత సందీప్ మహరాజ్..



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : మియాపూర్ డివిజన్ పరిధిలో మియాపూర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుర్గా మాత నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా మియాపూర్ శివాలయం వద్ద 100 గ్రాముల వెండి నాణెం వేలం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సందీప్ మహరాజ్ 2,50,000 లకు పాడి అనూహ్యమైన పోటీ వేలం పాట లో గెలుచుకుని విజేత గా నిలిచారు. లక్కీ డ్రా లో తాండ్ర హార్దిక గౌడ్ చేజిక్కించు కొన్నారు. ఈ సందీప్ మహరాజ్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నిత్య పూజలు అందుకున్న దుర్గా మాత వెండి నాణెం దక్కించుకోవడం మా అదృష్టం గా భావిస్తున్నామని అలాగే దుర్గా మాత మండపం నిర్వాహకులకు అమ్మదయ ఎల్లవేళల ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బండారు మోహన్ ముదిరాజ్, బండారు వినయ్ ముదిరాజ్ కలిసి వెండి నాణెం ను అందించి శాలువాలతో సత్కరించి అమ్మ వారి ఆశీస్సులతో వెండి నాణెం ను కైవసం చేసుకున్న సందీప్ మహరాజ్ కు, వారి కుటుంబ సభ్యులకు, తాండ్ర హార్దిక గౌడ్ కుటుంబ సభ్యులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమం లో శ్రావణ్ నాయుడు తో పాటు భక్త మహాశయులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాము వోట్ చోరీని అడ్డుకుందాం: వి. జగదీశ్వర్‌గౌడ్







శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎల్ సి బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ,తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ల ఆదేశాల మేరకు శేరిలింగంపల్లి లో కాంగ్రెస్ పోరాటం..సోమవారం రోజు గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు..జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ అగ్రనేత,పార్లమెంట్ సభ్యుడు రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపు మేరకు,ప్రజాస్వామ్య పరిరక్షణకు నిదర్శనంగా దేశవ్యాప్తంగా వోట్ చోరీ వ్యతిరేక కార్యక్రమం"ను కాంగ్రెస్ పార్టీ ఘనంగా నిర్వహిస్తోందని,అందులో భాగంగా తెలంగాణా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందుకు సాగుతున్నామని ,ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాలని, ప్రతి ఓటు పవిత్రమైనదని, ప్రజల హక్కులను హరించే ఓటు చోరీ వంటి చర్యలను అరికట్టాలని పిలుపునిచ్చారు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ బలపడాలంటే ఓటు హక్కు కాపాడబడాలని,ప్రతి పౌరుడు తన ఓటును స్వేచ్ఛగా వినియోగించే హక్కు కలిగి ఉన్నాడని,ప్రజల్లో అవగాహన కల్పించే ర్యాలీలు,చర్చావేదికలు బహిరంగ సభల ద్వారా ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రజలకు వివరించాల ని,ప్రజల ఓటు విలువను మోసం చేసే ఏ చర్యకూ కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది" అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, యువత,మహిళా నాయకులు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## ధర్నాకు వెళ్లకుండా పోలీసుల ముందస్తు అరెస్టు

మిర్యాలగూడ , అక్టోబర్ 6:- (వార్త మిర్రర్) ఆర్ఆర్ఆర్ నిర్మాణం అలైన్మెంట్ మార్చాలని, రైతుల భూములు కాపాడాలనీ కోరుతూ హైదరాబాద్ హెచ్ ఎం డి ఎ కార్యాలయం ముందు ధర్నాకు వెళ్లకుండా మిర్యాలగూడలో సిపిఎం నాయకులను సోమవారం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఒన్ టౌన్ సిపిఎం కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ ఎండి. అంజద్ లను ముందస్తు అరెస్టు చేసి ఒన్ టౌన్ పోలీసు స్టేషన్ లో ఉంచారు. అరెస్టులతో రైతుల న్యాయమైన డిమాండ్లను అణచివేయవద్దని వారు కోరారు. ఎంతమందిని ఎన్ని అరెస్టు చేసిన న్యాయ పోరాటం ఆగదని వారు అన్నారు. సిపిఎం హెచ్ఎండిఏ ముందు ధర్నా చేసిందని రైతుల న్యాయమైన పోరాటం చేసిందని వారు అన్నారు. రైతులకు న్యాయం చేయాలన్నారు.



## కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డ్ గడప గడపకు చేరాలి :- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 06 : మహేశ్వరం నియోజకవర్గంలోని మహేశ్వరం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి కాంగ్రెస్ బాకీ కార్డులను పార్టీ నాయకులు, కార్యకర్తలకు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డు కార్యక్రమంలో భాగంగా ప్రతి గడప గడపకు బాకీ కార్డు చేరేలా కృషి చేయాలి. ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను వివరించి, కాంగ్రెస్ పాలనలో రాష్ట్రానికి ప్రజలకు ఉన్న బాకీలను స్పష్టంగా తెలియజేయాలి అని సూచించారు.అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గట్టి బుద్ధి చెప్పేలా, బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు ఏకతాటిపై పనిచేసి విజయ డంకా మోగించాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఆంగోత్ రాజు నాయక్ పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్ వైస్ చైర్మన్ దేవరంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి సీనియర్ నాయకులు హన్మగళ్ళ చంద్రయ్య, కరోల్ల చంద్రయ్య ముదిరాజ్ పోతర్ల అంబయ్య యాదవ్ , మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు, మరియు బిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



## అమెరికా కాలిఫోర్నియా గ్లోబల్ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ పొందిన డాక్టర్ ఉప్పరి శేఖర్ సగరకు శుభాకాంక్షలు తెలిపిన దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : అమెరిక క్యాలీపోర్నియా గ్లోబల్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ అవార్డ్ ను ప్రధానం చేసింది. దేశ రాజధాని ఢిల్లీ నోయిడా మయూరి విహార్ లోని హోటల్ హాలిడే ఇన్ లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రముఖ హాలీవుడ్ హీరో రాహుల్ రాయ్ చేతుల మీదుగా అవార్డును అందజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఉప్పరి శేఖర్ సగర కు దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు



## 2004-05 పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 6 జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పూర్తి అయ్యి ద్విశాతాబ్దం గడిచిన సందర్భంగా విద్యార్థులందరు కలిసి గురువుల సమక్షంలో ఆత్మీయ సమ్మేళన కారక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఆ నాటి గణిత మాస్టారు గంగాధర్ నేడు మండల విద్యాధికారిగా పదోన్నతి పొంది ముఖ్య అతిథి స్థానంలో మాట్లాడుతూ... ఒకప్పటిలా విద్యా వ్యవస్థ లేదని, ఆనాడు విద్యార్థుల చదువు, సత్ప్రవర్తన కోసం ఏలాంటి దండనలు వేసిన తల్లిదండ్రులు ఎలాంటి ఫిర్యాదు చేయలేదని, నేటి విద్యార్థులకు చిన్న మందలింపు చేసిన గాని తల్లిదండ్రులు అభ్యంతరం తెలిపే పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితి మారితేనే విద్యార్థులకు చక్కటి చదువుతోపాటు, పెద్దలను ఎలా గౌరవించాలి, సమాజంలో ఏ విధంగా మెలగాలో అలవాటు పడుతుందని తెలిపారు. నేటి తల్లిదండ్రులైన ఆనాటి విద్యార్థులు మళ్ళీ 20 సంవత్సరాల వయస్సు వెనక్కి వెళ్లి అలనాటి జ్ఞాపకాలు తలుచుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో గురువులు గంగాధర్, శ్రీనివాస్, రామచంద్రం, కోటేశ్వరరావు, లక్ష్మణ్, చంద్రశేఖర్, సురేష్, మధుసూదన్, రమేష్, గుర్రం శ్రీనివాస్, ఇక్బాల్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# స్కూల్ గేమ్స్ ఉమ్మడి నల్గొండ జిల్లా బాక్సింగ్ జట్టు ఎంపిక





మిర్యాలగూడ , అక్టోబర్ 6:-( వార్త మిర్రర్) స్కూల్ గేమ్ ఫెడరేషన్ నల్గొండ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా బాక్సింగ్ సెలక్షన్స్ ను మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపు బాక్సింగ్ కోచింగ్ సెంటర్ లో అండర్ 14 17 సంవత్సరాల బాల,బాలికల సెలక్షన్ ను స్థానిక ఎంఈఓ బాలు నాయక్ ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వివిధ జిల్లా నుంచి వచ్చినటువంటి క్రీడాకారులు తమ ఉత్తమ ప్రదర్శన ప్రదర్శించి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావాలని కోరారు.చిన్న తనం నుండే బాక్సింగ్ క్రీడ ను ఎంపిక చేసుకొని ప్రదర్శించడం అనేది ఉత్తమ లక్షణంగా భావిస్తున్నామని అన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి దగ్గుపాటి విమల మాట్లాడుతూ ఈ పోటీలలో పాల్గొనే బాల,బాలికలను వెయిట్ కేటగిరి వారిగా సెలక్షన్స్ నిర్వహించి, జిల్లా జట్టును ఎంపిక చేసి ఈనెల 10 నుండి వరంగల్లో జరిగే రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలలో పాల్గొంటారని అన్నారు. కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ నియోజకవర్గ కన్వీనర్ శోభారాణి, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు బాల్తి వెంకటరత్నం, కస్తూరి రవీందర్, సురేందర్ రెడ్డి, శమీమ్ అక్తర్, నాగలక్ష్మి, జనార్దన్ రెడ్డి, అశ్రఫ్ అహ్మద్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ కౌన్సిలర్ గంధం రామకృష్ణ గుండెపోటుతో మరణం బాధాకరం

### ఎమ్మెల్యే బిఎల్ఆర్ నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులు



మిర్యాలగూడ, అక్టోబర్ 6:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ మునిసిపల్ మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ నాయకులు గంధం రామకృష్ణ (50)సోమవారం గుండెపోటుతో మరణించారు. మధ్యాహ్నం సుమారు ఒంటి గంటకు గుండెపోటు రాగా వెంటనే మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తీసుకు రాగా వైద్యులు పరీక్షించి చనిపోయినట్టు తిప్పారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అనుచర గణం బిఎల్ఆర్ బ్రదర్స్ సభ్యుడైన రామకృష్ణ పట్టణంలోని 14వ వార్డు రాంనగర్ కౌన్సిలర్ గా పని చేశారు. ఆయన నేత్రాలను దానం చేసేందుకు కుటుంబ సభ్యులు అంగీకరించగా నేత్రనిది ఆధ్వర్యంలో సేకరించారు. ఆయన అంత్యక్రియలు మంగళవారం నిర్వహించనున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మృతి సమాచారం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ నాయకులు, 14వ వార్డ్ మాజీ కౌన్సిలర్ రామకృష్ణ ఇంటికి చేరుకొని పార్థివదేహానికి శాసనసభ్యులు బిఎల్ఆర్, సతీమణి బత్తుల మాధవి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు, సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్, కాంగ్రెస్ నాయకులు, నూకల వేణుగోపాల్ రెడ్డి, తలకొప్పుల సైదులు, మాజీ కౌన్సిలర్లు ముదిరెడ్డి నర్సిరెడ్డి, బెజ్జం సాయి, శేఖర్ రెడ్డి, ఎండి.జానీ, పాతురి ప్రసాద్, రవినాయక్, యాదగిరి, ఎండి.మొయిజ్, పాతూరి శరత్, ఎండి.సలీం, సిద్ధూనాయక్, ఆరిఫ్, ఎండి.అలీం, ఉబ్బపల్లి కాశయ్య, , బిఎల్ఆర్ బ్రదర్స్. పాల్గొన్నారు.



# ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయునికి డిఈవో చేతుల మీదుగా ఘన సన్మానం

### అయోధ్య శ్రీరాముని చిత్రపటం ప్రదానం

### విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి డిఈవో కేలోత్ రాము నాయక్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 6 : జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల రాయికల్ లో హిందీ స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న జోంగోని రాజేశం సెప్టెంబర్ -30 న ఉద్యోగ పదవీ విరమణ చేసిన సందర్భంగా వారికి రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు సంఘ పక్షాన జిల్లా విద్యాశాఖాధికారి కేలోత్ రాము నాయక్ చేతుల మీదుగా ఘనంగా శాలువాతో సత్కరించి, అయోధ్య శ్రీరాముని చిత్రపటం అందజేసారు. ఈ సందర్భంగా డిఈవో మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, వృత్తి నిబద్ధత తో పని చేయాలని అన్నారు. ఆర్.యు.పి.పి రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ మాట్లాడుతూ జోంగోని రాజేశం ఉద్యోగ జీవితంలో విద్యార్థులలో జాతీయ భావాలు, దేశభక్తిని పెంపొందించడమే కాకుండా ఉత్తమ విద్యార్థులుగా, పౌరులుగా తీర్చిదిద్దారని, హిందీ భాష అంటేనే జాతీయభావాన్ని, మాతృదేశ ఔన్నత్యాన్ని చాటుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.యు.పి.పి రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, రంగు రాజేశం, టిఆర్టిఎఫ్ జిల్లా అధ్యక్షులు తుంగూరి సురేష్, పేటా అధ్యక్షులు విశ్వప్రసాద్, సాయికృష్ణ, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వామ్మో ఒక్క కొబ్బరి బొండానికి అర్థశతకమా?

### - కల్వకుర్తిలో కొబ్బరి బొండాల పేరుతో దోపిడి

### - బాల కార్మికులు కత్తులతో సాహసం

కల్వకుర్తి అక్టోబర్ 6 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండలంలో జోరుగా కొబ్బరి బొండాల మాఫియా నడుస్తోంది. ఇందిరానగర్ కామన్ ఎదురుగా ఉన్న కొబ్బరి బోండాల వ్యాపారులు పక్కనే ఉన్న వెంకటరమణ, సిబిఎం , ఇతర క్లినిక్ కి అనారోగ్యంతో వచ్చే వారు శక్తి కోసం దాహార్తిని తీర్చేందుకు పక్కనే ఉన్న కొబ్బరి బోండాలు తాగడానికి వచ్చే వారితో ధనార్జనేధ్యేయంగా అధిక ధరలకు విక్రయిస్తున్నారు.ఒక కొబ్బరికాయకు రూ"50 రూపాయలు అంటు హాస్పిటల్ కి వచ్చిన వారితో డబ్బులు దండుకుంటున్నారు. చిన్న పెద్ద అనే తేడా లేకుండా కొబ్బరి కాయలకు ఒకే రేటు అంటూ విక్రయిస్తున్నారు. ఇదేంటి అని ప్రశ్నిస్తే ఏం చేసుకుంటారో చేసుకోండి అంటూ దురుసుగా ప్రవర్తిస్తున్నారు.అయితే నేచురల్ వాటర్ పైగా ఆరోగ్యానికి మంచిదని కొబ్బరి నీళ్లు తాగేందుకు జనాలు మక్కువ చూపుతారు.వీరి అవకాశాన్ని అదునుగా భావించి కొబ్బరి బోండాల ధరలు అమాంతం పెంచేశారు. పైగా చిన్న పిల్లల్ని కొబ్బరి బోండాలను విక్రయించేందుకు కత్తులతో సాహసం చేస్తున్నారు. నియంత్రించాల్సిన బాల కార్మికుల అధికారులు కనిపించడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ధరలను నియంత్రించలేక వదిలేయడంతో ఇష్టానుసారంగా పెంచేశారు. సామాన్య ప్రజలు తాగాలంటే కొబ్బరి బోండా ధరలే మండిపోతున్నాయి. ఒక్క కొబ్బరి బొండం ధర రూ.50 అంటూ ఇస్తానుసారంగా ధరలు పెంచేస్తున్నారు. ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో ప్రజలు ఉండిపోతున్నారు. తక్షణమే కొబ్బరి బోండాల ధరలు తగ్గించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని లేదంటే సామాన్య ప్రజలకు అందని ద్రాక్షగానే మిగిలిపోతుందని డిమాండ్ చేస్తున్నారు.



# గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన ఆయుష్ కరాటే అకాడమీ విద్యార్థులు

దేవరకొండ అక్టోబర్ 06 వార్త మిర్రర్ చెన్నైలో జరిగిన వరల్డ్ కరాటే మాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన పోటీలలో దేవరకొండ ఆయుష్ కరాటే అకాడమీ విద్యార్థులు మంచి ప్రతిభను చాటుకున్నారని మాస్టర్ చైతన్య ఒక ప్రకటన లో తెలిపారు. వరల్డ్ మాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాస్టర్స్ బాలమురుగన్ సమన్వయంతో చెన్నైలోని ఎస్పి వి ఈ టి కళాశాలలో ఈ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిషి నాద్, ఏ కే ఎస్ వినోద్ సర్వాగి డిస్టిక్ గవర్నర్ ఎంఎస్ శర్వానంద్ ప్రస్తుత డిస్ట్రిక్ట్ గవర్నర్ లు హాజరయ్యారు. ఈ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచిన నల్గొండ జిల్లా దేవరకొండ ఆయుష్ కరాటే అకాడమీ మాస్టర్ టి. చైతన్య ఆధ్వర్యంలో శిక్షణ పొంది ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన పున్న శ్రీ జన్ మాకం అఖిల్ తూటీక జయ సాయి కార్తీక్ లు ఈ పోటీలలో గిన్నిస్ రికార్డు సాధించారు. పోటీలలో విజయ సాధించిన వారికి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు వారికి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మాస్టర్ టీ.చైతన్య మాట్లాడుతూ విద్యార్థు లు పూర్తి అంకితభావంతో క్రమశిక్షణతో నిరంతర శ్రమతో ఈ విజయాన్ని సాధించారని విద్యార్థులకు సహకరించిన వారి తల్లిదండ్రులకు మాస్టర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చిన్నతనంలోనే విద్యార్థులు ప్రపంచ స్థాయి రికార్డును సాధించినందుకు విద్యార్థులకు విద్యార్థిని తల్లిదండ్రులకు వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ విజయంతో ఆయిస్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్రంలో కాకుండా దేశవ్యాప్తంగా అత్యున్నత గౌరవ స్థానాన్ని సంపాదించిందని ఈ ఘనతను అందించిన విద్యార్థులకు మరింత ప్రేరణగా నిలుస్తుందని వారు తెలిపారు. ఈ విజయం దేవరకొండ ప్రాంతానికి కాకుండా భారతదేశానికి కూడా గర్వకారణమైనదిగా ఈ ఘనత నిలుస్తుందని వారు అన్నారు.





# అందెలను హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు

### ఒక వర్గం మెప్పుకోసం పనిచేస్తున్న అధికార యంత్రాంగం -

### -హిందువుల మనోభావాలను దెబ్బతీస్తే సహించం - శ్రీరాములు అందెల

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 06 : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సుల్తాన్ పూర్ గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న మదర్సా పై చర్యలు తీసుకోవాలని గత కొంతకాలంగా పోరాటం చేస్తున్న రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు నిన్న సుల్తాన్ పూర్ గ్రామంలో ఉన్నటువంటి బొడ్రాయిపై ఒక వర్గం వారు కారు ఎక్కించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ సోమవారం సుల్తాన్ పూర్ లో ధర్నా చేపట్టాలని పిలుపునివ్వడంతో ఉదయాన్నే బాలాపూర్ సిఐ సుధాకర్ మరియు ఇబ్రహీంపట్నం సీఐ మహేందర్ రెడ్డి...శ్రీరాములు ని హౌస్ అరెస్ట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ మూడు నెలల క్రితం అక్రమంగా నిర్వహిస్తున్న మదర్స పై చర్యలు తీసుకోవాలని గ్రామంలో ధర్నా చేయడం జరిగిందన్నారు... అధికారులు మరియు పోలీసు యంత్రాంగం ఒక వర్గం వారి మెప్పుకోసం పనిచేస్తున్నారని హిందువులకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ శుక్రవారం వరకు సమస్యను పరిష్కరించకపోతే హిందూ సంఘాలతో కలిసి మదర్సాను ముట్టడిస్తామని హెచ్చరించారు.




# జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 6

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడా పోటీలలో ఈనెల 07 -10-2025 నుంచి 10-10-2025 వరకు వాలీబాల్ కబడ్డీ ఖోఖో క్రీడా పోటీల్లో పాల్గొంటారని ప్రధానోపాధ్యాయులు గజ్జెల నరేందర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు లక్ష్మీకాంతం, రమేష్, విజయ్ కుమార్, కిరణ్, రమ, యశోద, వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ద్విచక్ర వాహనాన్నిలారీ ఢీకొట్టడంతో ఇద్దరు మృతి

దేవరకొండ అక్టోబర్ 06 వార్త మిర్రర్ : దేవరకొండ మండలం కొండ భీమనపల్లి గ్రామ పరిధిలో సోమవారం సాయంత్రం ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ఇద్దరు దుర్మరణం పాలయ్యారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం కొండ భీమనపల్లి సమీపంలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద దేవరకొండ నుండి చారగొండకు మోటార్ ద్విచక్ర వాహనం పై యువకుడు, మహిళ వెళుతుండగా ఎదురుగా వస్తున్న లారీ ఢీకొంది. ఈ దుర్ఘటనలో వారిద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతి చెందిన ఇద్దరిదీ నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ గ్రామనికి చెందిన వారు కొట్ర శివ, మరొకరి వివరాలు పూర్తిగా తెలియ రాలేదు.దేవరకొండ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# సుప్రీంకోర్టు సిజెఐ బిఆర్ గవాయిపై దాడి

### దాడిని తీవ్రంగా ఖండించిన న్యాయవాది ఎర్ర కృష్ణ జాంభవ్



దేవరకొండ అక్టోబర్ 06 వార్త మిర్రర్ : సుప్రీంకోర్టు సిజెఐ బిఆర్ గావాయి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు న్యాయవాది కృష్ణ జాంభవ్ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇది కేవలం న్యాయవ్యవస్థపైనే కాదు దేశంపై జరిగిన దాడిగానే పరిగనించాలని మతం పేరుతో దేశంపై, న్యాయవ్యవస్థపై దాడి జరుగుతున్నదంటే సాధారణ ప్రజల పట్ల దాడులు సంఘటనలు తీవ్రస్థాయిలో ఉంటున్నాయని ఇలాంటి వారిని ఉద్దేశించేదే లేదని వారు ఎద్దేవా చేశారు.దేశంలోనే మత ఉగ్రవాదులు అన్ని రంగాలలో రాజ్యాంగ, దేశ వ్యతిరేఖ కార్యాకలపాలకు పాల్పడుతూ భిన్నత్వంలో ఏకత్వం నినాదాన్ని దెబ్బతీసి కల్లోలం చేయాలన్నే వారి లక్ష్యంగా దేశంలో రాజ్యాంగ వ్యతిరేక కార్యకలాపాలు నిరహిస్తున్నా ఆర్ఎస్ఎస్ సంస్థను ఉగ్రవాద సంస్థగా పరిగణించాలనీ ఆర్ఎస్ఎస్ ను వెంటనే రద్దు చేయాలనీ ఆయన డిమాండ్ చేశారు. అల్లరి మూకలని అరెస్ట్ చెయ్యాలని బేషరతుగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రాజీనామా చేయాలని దేశానికి ఆర్ఎస్ఎస్ బిజెపి ఎంత ప్రమాదమో ప్రజలందరూ అర్థం చేసుకోవాలనీ వారు తెలియజేశారు. మంగళవారం నాడు దేశవ్యాప్త నిరసనకు దేశ పౌరులందరు, ప్రజా సంఘాలు, కుల, మత, మహిళా సంఘాలు, ప్రభుత్వ ఉద్యోగులు న్యాయవాదులు, కోర్టు స్టాఫ్ ప్రతి ఒక్కరు విధులను బహిష్కరించాల్సిందిగా వారిని కోరారు.

# కెమికల్ కంపెనీలలో రజక వృత్తి పని స్థానికులకే ఇవ్వాలి

**రజకులకు ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి.**





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 06 : తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం చౌటుప్పల్ మండలం,మున్సిపల్ రజక మహాసభ జయశ్రీ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ మహాసభకు చామకూర యాదయ్య అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథులుగా తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 యేండ్లు అయిన రజకులు సామాజికంగా,ఆర్థిక,రాజకీయంగా తీవ్రంగా వెనకబడి ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.నేటికీ రజక వృత్తిపై వేలాది కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయని, ఉపాధి కల్పించబడే చౌటుప్పల్ చుట్టుపక్కల ఉన్నటువంటి కెమికల్ కంపెనీల బట్టలు శుభ్రత చేసే వృత్తి పని స్థానిక రజక సొసైటీల ద్వారా పని కల్పించి ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో రజకులకు సర్పంచి ,ఎంపీటీసీ ,వార్డ్ మెంబర్లుగా అవకాశాలు కల్పించాలని 42 శాతం బీసీ రిజర్వేషన్లు కల్పించి ఒక వర్గీకరణ కూడా చేపట్టాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో రజక వృత్తిదారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వృత్తిదారులకు సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసి ఆర్థికంగా బలోపేతం చేయాలని ఈ సందర్భంగా తెలిపారు. రజకులకు ప్రత్యేక సామాజిక భద్రతకు చట్టం చేయాలని, 50 ఏళ్లు నిండిన వృత్తిదారులందరికీ పెన్షన్ పథకం ఏర్పాటు చేయాలని వారు సభలో తీర్మానాలను ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్ మాట్లాడుతూ వృత్తి చేసే రజకులకు మోడ్రన్ ధోబీ ఘాట్లు మున్సిపాలిటీలో నిర్మించాలని, మోపైడ వాహనాలు అందించాలని, రజక ఫెడరేషన్ కు పాలకవర్గం ఏర్పాటు చేయాలని సందర్భంగా ప్రభుత్వా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బాతరాజు దశరథ,జిల్లా గౌరవ అధ్యక్షులు బాతరాజు యాదగిరి,మండల ప్రధాన కార్యదర్శి చామకూరి యాదయ్య,మలిగే నరసింహ,మలిగే బాలకృష్ణ,కేతరాజు అచ్చయ్య, చిలక రాజు యాదగిరి,బాతరాజుసత్యం, పెదగంటి లింగస్వామి, బొల్లారం లక్ష్మీనారాయణ,గరిసే నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



## ఓయూ లోని వివిధ విభాగాల్లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించిన విసి ప్రా. కుమార్ మొలుగరం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 6 : క్యాంపస్ లోని ఆయా కళాశాలలు, విభాగాల్లో ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కమార్ మొలుగరం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. తరగతి గదుల్లోని విద్యార్థులతో ముచ్చటించారు. నిర్దుష్ట సమయానికి తరగతులు జరుగుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. కొన్ని చోట్ల విద్యార్థులు తరగతి గదుల్లో కూర్చున్నప్పటికీ అధ్యాపకులు అందుబాటులో లేకపోవటాన్ని గుర్తించారు. సమయానికి తరగతులకు హాజరుకాని అధ్యాపకులపై చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. పలు కళాశాలల్లో ఆయా విభాగాలను కలియతిరిగారు. అధ్యాపకుల హాజరుపట్టికను పరిశీలించారు. తరగతులకు హాజరుకాని అధ్యాపకుల నుంచి వివరణ తీసుకోవాల్సిందిగా ఆయా విభాగాధిపతులను ఆదేశించారు. అకడమిక్ ఎక్సలెన్స్ సాధించే దిశగా అధ్యాపకులందరూ సమయ పాలన పాటించాలని స్పష్టం చేశారు. విద్యా బోధన, పరిశోధనల్లో చురుగ్గా పాల్గొని ఓయూ సమగ్రాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు, అధ్యాపకుల తో మాట్లాడిన ప్రొఫెసర్ కుమార్.... వర్శిటీ నుంచి అవసంమైన సహకారాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. తరగతి గదుల్లో అకస్మిక తనిఖీలో ఉపకులపతి ఆచార్య కుమార్ తో పాటు ఓఎస్డీ ప్రొఫెసర్ జితెందర్ నాయక్ ఉన్నారు.

# తాళ్ల అజయ్ కి ఓయూ డాక్టరేట్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 6 ....ఉస్మానియా యూనివర్సిటీ చరిత్ర శాఖ లో వరంగల్ జిల్లా, చెన్నారావుపేట(రాజీవ్ నగర్ కాలనీ) గ్రామానికి కి చెందిన తాళ్ల అజయ్ కి ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. మాజీ చరిత్ర విభాగాధిపతి,మాజీ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్, సోషల్ సైన్స్ డీన్, ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ఆర్కియాలజీ మ్యూజియం అండ్ హెరిటేజ్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ అయిన రిటైర్డ్ ప్రొఫెసర్ అర్జున్ రావు కుతాడి పర్యవేక్షణలో తెలంగాణ ఉద్యమంలో విద్యార్థుల పాత్ర (1956 – 2014) అనే అంశంపై పరిశోధన కొనసాగింది. పరిశోధన లో భాగంగా జాతీయ ఫెలోషిప్ ఐ సి ఎస్ ఎస్ ఆర్ (ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్) కి ఎంపికై డాక్టోరల్ ఫెలో గా పరిశోధన చేస్తూ జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పరిశోధన పత్రాలు సమర్పించారు, చెన్నారావుపేట రాజీవ్ నగర్ కాలనీకి చెందిన తాళ్ల యాకయ్య, కరుణశ్రీ దంపతుల కుమారుడైన అజయ్ పాఠశాల విద్య 10 వ తరగతి చెన్నారావుపేట జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాల లో ఇంటర్మీడియట్ మహేశ్వర (ఎం.ఆర్), డిగ్రీ ఆచార్య కళాశాలలో పూర్తిచేసి ఉస్మానియా యూనివర్సిటీ పీ.జీ కాలేజీలో ఎం.ఎ పూర్తి చేశాడు. ప్రస్తుతం ఉస్మానియా యూనివర్సిటీ లో అధ్యాపకుడిగా విధులు నిర్వహిస్తున్నాడు.మొదటి నుండి సామాజిక శాస్త్రాల విద్య అధ్యయనంతో పాటు చదువుకున్న జ్ఞానాన్ని ఆచరణలో పెట్టాలనే లక్ష్యంతో సామాజిక సమస్యల పరిష్కారంగా సామాజిక,రాజకీయ అంశాల పట్ల చురుగ్గా ఉంటూ అనేక సామాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహించారు.బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ (బిఎస్ఎఫ్)నాయకుడిగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు.గ్రామంలో భీమ్ సేన యూత్ ఏర్పాటుచేసి గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు చేశారు, దళిత శక్తి ప్రోగ్రాం (డి.ఎస్.పి) మండల అధ్యక్షుడిగా,విద్యార్థి విభాగం రాష్ట్ర కన్వీనర్ గా పనిచేశాడు.ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా సామాజిక తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్ (ఎస్ టి ఎస్ ఏ) ను ఏర్పాటు చేసి ఎస్సీ వర్గీకరణ అమలు ఉద్యమం,ఎస్సీ ఎస్టీ బీసీ సామాజిక వర్గాల చైతన్య కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా బంధు,మిత్రులు, గ్రామస్థులు పలువురు అభినందనలు తెలిపారు



## అద్భుతం సృష్టించిన స్టాక్..

## రూ.1 లక్ష పెట్టుబడిని రూ.1.84 కోట్లుగా మార్చింది

గత నెలలోనే ఈ స్టాక్ 90% కంటే ఎక్కువ పెరిగింది. సరళంగా చెప్పాలంటే, ఎవరైనా ఒక నెల క్రితం రూ.100,000 పెట్టుబడి పెట్టి ఉంటే వారి ఖాతాలో ఈరోజు రూ.190,000 ఉంటుంది. దీని అర్థం కేవలం ఒక నెలలోనే..ఈ రోజుల్లో స్టాక్ మార్కెట్ బూమ్‌ను ఎదుర్కొంటోంది. అంటే చాలా కంపెనీల షేర్లు పెరుగుతున్నాయి. పెట్టుబడిదారులు భారీగా సంపాదిస్తున్నారు. కానీ ఈ బూమ్ మధ్య ఒక చిన్న కంపెనీ షేర్లు మిమ్మల్ని ఆశ్చర్యపరిచే సంచలనాన్ని సృష్టించాయి. ఆ కంపెనీ పేరు ఇండో థాయ్ సెక్యూరిటీస్ లిమిటెడ్. ఒకప్పుడు 2 రూపాయల కంటే తక్కువ ధర పలికిన ఈ కంపెనీ షేర్లు ఇప్పుడు పెట్టుబడిదారులను లక్షాధికారులుగా మార్చాయి. దీని స్టాక్ చూపరులు కూడా ఆశ్చర్యపోయేంత లాభాలను ఆర్జించింది.ఇది కూడా చదవండి: %ుఎుఎవతీఖుఏఖుఎ%'%ం ఖీఱతీర ుఎవంశ్రీఖ జుఎ%: తెలంగాణలో మొట్టమొదటి టెస్లా ఎలక్ట్రిక్ కారును కొన్నది ఎవరో తెలుసా?ఒక నెలలో డబ్బు రెట్టింపు:ముందుగా ఇటీవలి పరిస్థితి గురించి మాట్లాడుకుందాం. గత నెలలోనే ఈ స్టాక్ 90% కంటే ఎక్కువ పెరిగింది. సరళంగా చెప్పాలంటే, ఎవరైనా ఒక నెల క్రితం రూ.100,000 పెట్టుబడి పెట్టి ఉంటే వారి ఖాతాలో ఈరోజు రూ.190,000 ఉంటుంది. దీని అర్థం కేవలం ఒక నెలలోనే రూ.90,000 ప్రత్యక్ష లాభం. ఈరోజు, సోమవారం కూడా ఇది 3.31% లాభపడి రూ.315ను అధిగమించింది.ఒక సంవత్సరం అంచనాలను పరిశీలిస్తే ఈ స్టాక్ అద్భుతంగా పనిచేసింది. ఇది కేవలం ఒక సంవత్సరంలోనే పెట్టుబడిదారుల రాబడిని దాదాపు నాలుగు రెట్లు పెంచింది. అంటే, ఒక సంవత్సరం క్రితం రూ.1 లక్ష పెట్టుబడి పెట్టిన వ్యక్తి ఇప్పుడు దాదాపు రూ.4 లక్షలు సంపాదించాడు. ఇది చాలా అద్భుతమైన లాభం. ప్రజలు ఇప్పటికే ఈ స్టాక్ గురించి మాట్లాడుతున్నారు. సోమవారం ఇది రూ.ప317 ఆల్ టైమ్ గరిష్ట స్థాయిని కూడా తాకింది. దీని జోరు ఇంకా ఆగలేదని సూచిస్తుంది.5 ఏళ్లలో లక్షాధికారి చేసిన స్టాక్ఐదు సంవత్సరాలు వెనక్కి తిరిగి చూసుకుంటే ఈ స్టాక్ నిజమైన విలువ స్పష్టమవుతుంది. నమ్మడం కష్టం. కానీ ఈ స్టాక్ ఐదు సంవత్సరాలలో 18,300% కంటే ఎక్కువ రాబడిని ఇచ్చింది. ఐదు సంవత్సరాల క్రితం ఈ స్టాక్ విలువ కేవలం రూ.1.71. రూ.2 కంటే తక్కువ. ఈ రోజు మీరు కేవలం ఒక క్యాండీ కూడా పొందలేని ధర. నేడు, దాని ధర రూ.315 కంటే ఎక్కువ. ఆ సమయంలో ఈ స్టాక్‌లో రూ.1 లక్ష పెట్టుబడి పెట్టడానికి ధైర్యం చేసిన ఎవరైనా తమ డబ్బు రూ.18.4 మిలియన్లకు పైగా పెరగడం చూసి ఉండేవారని ఊహించుకోండి. కేవలం రూ.1 లక్ష పెట్టుబడి ఐదు సంవత్సరాలలో రూ.18.3 మిలియన్లకు పైగా లాభాన్ని ఆర్జించింది. ఆ సమయంలో ఈ చౌకైన స్టాక్‌ను కొనుగోలు చేసి ఓపికగా ఉన్న ఎవరైనా ఇప్పుడు హాయిగా కూర్చుని కోట్లను కలిగి ఉన్నారు.

# డాక్టరేట్ పట్టా అందుకున్న కొర్ర కిషన్ నాయక్

**డాక్టరేట్ అందించిన డే స్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ టెక్సాస్ యుఎస్ఏ**



దేవరకొండ అక్టోబర్ 06 వార్త మిర్రర్ :::::సమాజంలో సమాచార హక్కు చట్టం పై ప్రజలు మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం మరింత పెరిగిందని సమాచార హక్కు చట్టం రక్షణ సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ అన్నారు. హైదరాబాదులో సోమవారం నాడు డే స్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ టెక్సాస్ యు ఎస్ ఏ వారు గౌరవ డాక్టరేట్ పట్టాను నల్లగొండ జిల్లా గుండ్లపల్లి (డిండి) మండలం కొత్త తండా కు చెందిన సమాచార హక్కు చట్టం రక్షణ సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ చేసిన సేవలను గుర్తించి ఘర్షణ శ్రీనివాస్ పుష్ప రాజశేఖర్ సినీ ప్రముఖుల చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ పట్టాను అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ఆర్.టి.ఐ సమాచార హక్కు చట్టం పై ప్రజలలో అవగాహన కల్పిస్తూ ప్రజల కోసమే రూపొందించబడిన ఆర్టిఐ పై ప్రజలలో మరింత మేలుకొలుపును పెంపొందించే దిశగా ముందుకు వెళుతున్న క్రమంలో ఇలాంటి గౌరవ డాక్టరేట్ ను అందించడం శుభ తరుణమని వారన్నారు. ఈ గౌరవ డాక్టరేట్ పట్టా %శ్రీ%అందుకోవడంతోపాటు మరింత బాధ్యత పెరిగిందని ప్రజలు ప్రభుత్వం రూపొందించిన చట్టాలను వినియోగించుకోవాలని ప్రతి ఒక్కరికి చట్టంలో ప్రశ్నించే అధికారం ఉందని ప్రజలు ప్రభుత్వ అధికారులు పనితీరులోనీ ప్రజల స్వంతమైన చట్టపరమైన అంశాలను ప్రజలు ఉపయోగించుకోవాలని వారు కోరారు. రానున్న రోజులలో సమాచార హక్కు చట్టంపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజలలో అవగాహన కొరకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయబోతున్నామని ప్రజలు సమాజం పట్ల బాధ్యత కలిగిన యువకులు ముందుకు రావాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు తెలంగాణ వ్యాప్తంగా ప్రముఖులు సంఘ సేవకులు తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్ఎన్ఎల్‌కు కొత్త కస్టమర్లు

న్యూఢిల్లీ, అక్టోబర్ 6: ప్రభుత్వరంగ సంస్థ బీఎస్ఎన్ఎల్ కొత్త కస్టమర్లను ఆకట్టుకున్నది. సరాసరిగా ఏడాది తర్వాత తొలిసారిగా ఆగస్టు నెలలో ఈ నెట్‌వర్క్‌ను అత్యధిక మంది ఎంచుకున్నట్టు టెలికాం నియంత్రణ మండలి ట్రాయ్ తాజాగా వెల్లడించింది. దీంతోపాటు దేశీయ టెలికాం దిగ్గజం జియోతోపాటు ఎయిర్‌టెల్ నెట్‌వర్క్‌లోకి కొత్తగా చాలా మంది చేరారని తెలిపింది. జూలై చివరినాటికి 122 కోట్లుగా ఉన్న మొత్తం టెలిఫోన్ సబ్‌స్క్రైబర్లు ఆ తర్వాతి నెల చివరినాటికి 122.45 కోట్లకు చేరుకున్నారని తన నెలవారి సమీక్షలో వెల్లడించింది. కొత్తగా ఆగస్టు నెలలో 35.19 లక్షల మంది జతయ్యారు. వీరిలో జియోకు అత్యధికంగా 19 లక్షల మంది చేరగా, బీఎస్ఎన్ఎల్‌కు 13.85 లక్షలు, ఎయిర్‌టెల్ పరిధిలోకి 4.96 లక్షల మంది చేరారు. ప్రైవేట్ టెలికాం ఆఫరేటర్లు టారిఫ్ రేట్లను పెంచుతూ గతేడాది సెప్టెంబర్‌లో నిర్ణయం తీసుకోవడంతో ఆ నెలలో బీఎస్ఎన్ఎల్ సేవలను లక్షలాది మంది ఎంచుకున్నారు. మళ్లీ ఏడాది తర్వాత ఆగస్టు నెలలోనే భారీగా సబ్‌స్క్రైబర్లు చేరడం విశేషం.

# డాక్టరేట్ పట్టా పొందిన ఆర్ఎంపి డాక్టర్ జిలాని





డిండి(గుండ్లపల్లి) అక్టోబర్ 06 వార్త మిర్రర్గ్రామీణ ప్రాంతాలలో నిరుపేదలకు సేవ చేయాలన్న సేవా దృక్పథంతో పేదలకు వైద్య సేవలను "తక్కువ ఖర్చుతో "అందిస్తున్న డాక్టర్ ఎండి. జిలాని . హైదరాబాదులో సోమవారం నాడు" డే స్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ యూఎస్ఏ" వారు నిర్వహించిన డాక్టరేట్ పట్టా కార్యక్రమంలో... నల్గొండ జిల్లా డిండి మండల కేంద్రంలో ప్రాథమిక చికిత్స ద్వారా చుట్టుపక్కల పరిసర ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందిస్తూ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నందుకుగాను నాగర్ కర్నూల్ జిల్లా వంగూరు మండలం నిజాంబాద్ గ్రామానికి చెందిన ఎండి. జిలానీకి గౌరవ డాక్టరేట్ పట్టాను కార్యక్రమం నిర్వహకులచే అందుకున్నారు. ఈ కార్యక్రమం అనంతరం డాక్టరేట్ పట్టా పొందిన ఎండి జిలాని మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా అనునిత్యం నిరుపేదల కోసం నేను చేసినటువంటి సేవా కార్యక్రమాలను గాను గౌరవ డాక్టరేట్ పట్టా పొందడం ఎనలేని గర్వకారణం అని తెలిపారు..ఈ డాక్టరేట్ గౌరవంతో సామాజిక సేవ పట్ల మరింత బాధ్యత పెరిగిందని రానున్న రోజుల్లో విస్తృతంగా సేవా కార్యక్రమాలు మరియు వైద్య శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు.